RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ శనివారం 14.02.2026 సంపుటి : 03 సంచిక :71 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Saturday 14.02.2026 Volume: 03 Issue 71 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## పెద్దపల్లిలో మంత్రి దుద్దిళ్ల హవా



6లో..

# పురపోరు..కాంగ్రెస్ జోరు





## అక్కడక్కడా

# బ్రేకులు


9లో..

**74 మునిసిపాలిటీలు, 4 కార్పొరేషన్లలో విజయబావుటా.. 24 మునిసిపాలిటీల్లో నెలకొన్న హంగ్..వీటిలోనూ అత్యధికం ఎంఐఎం, స్వతంత్రుల మద్దతు, ఎక్స్ అఫీషియో ఓట్లతో కాంగ్రెస్‌కే దక్కే చాన్స్..17 చోట్ల బీఆర్ఎస్‌కు మెజారిటీ, బీజేపీకి 'సున్నా'..వడ్డేపల్లి మునిసిపాలిటీని దక్కించుకున్న ఫార్వర్డ్ బ్లాక్..నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం కార్పొరేషన్లలో హంగ్!.. ఎంఐఎంతో కలిసి నిజామాబాద్, సీపీఐతో కలిసి కొత్తగూడెం కార్పొరేషన్లను అధికార పార్టీ దక్కించుకునే అవకాశం..ఉత్తరం నుంచి దక్షిణ తెలంగాణ దాకా హస్తం హవా..రెండో స్థానంలో బీఆర్ఎస్.. పరిమితంగానే బీజేపీ ప్రభావం**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డులకు గాను 2,581 వార్డుల ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,349 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 74 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 718 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 17 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది.

## ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా! మా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఎక్కడా?

### బ్యాలెట్ బాక్స్‌లో లెటర్ ప్రత్యక్షం



ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా!

మేము రిటైర్మెంట్ అయి 15 నెలలు గడిచింది. మాకు రావలసిన, మీరు చెల్లించాల్సిన డబ్బులు ఏ ఒక్క పైసా కూడా రాలేదు. ఇవ్వలేదు అనేక ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలవుతూ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఇప్పటి వరకు 62 మంది చనిపోయారు. అందుకే బాధతో మేము చనిపోక ముందే మా డబ్బులు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము.

**మున్సిపల్** ఎన్నికల కౌంటింగ్ వేళ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి బయటపడింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించకుండా రేవంత్ సర్కార్ చేస్తున్న జాప్యంపై నిరసన తెలుపుతూ బ్యాలెట్ బాక్స్‌లో ఓ లెటర్ ప్రత్యక్షమైంది. ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్‌మెంట్స్ బెనిఫిట్స్ ఎక్కడా అంటూ అందులో పెన్షనర్లు ప్రశ్నించారు.సూర్యాపేట మున్సిపాలిటీలోని 47వ వార్డులోని బ్యాలెట్ బాక్స్‌లో ఓట్లను లెక్కిస్తుండగా ఈ లెటర్ బయటపడింది. అందులో.. " ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా! మేం రిటైర్‌మెంట్ అయ్యి 15 నెలలు గడిచింది. మాకు రావాల్సిన, మీరు చెల్లించాల్సిన డబ్బులు ఏ ఒక్క పైసా కూడా రాలేదు. ఇవ్వలేదు. అనేక ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలవుతున్నాం. ఆస్పత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఇప్పటివరకు 62 మంది చనిపోయారు. అందుకే బాధతో మేం చనిపోక ముందే మా డబ్బులు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం" అని ఆ లేఖలో ఉంది. ఈ లెటర్ ఇప్పుడు వైరల్‌గా మారింది.

### 90 శాతం గెలవకుంటే..

## అదో గెలుపా?

**అధికారంలో ఉండి.. ఆ మాత్రం గెలవకపోతే ఎలా? : కేటీఆర్**

**ప్రధాన ప్రతిపక్షంగా మేం సఫలమయ్యాం**

9లో..



అధికారంలో ఉన్న పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం 80-90 శాతం స్థానాలు గెలవకపోతే అది గెలుపు ఎలా అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గతంలో మునిసిపల్ ఎన్నికలు జరిగితే మొత్తం 130 మేయర్లు, చైర్ పర్సన్లకు బీఆర్ఎస్ పార్టీ 122 స్థానాలు గెలిచిందని గుర్తు చేశారు.

### జెండా మోసిన కార్యకర్తలకే

## ఈ విజయం అంకితం

**ఈ విజయం నా బాధ్యతను మరింత పెంచింది**

**మునిసిపల్ ఎన్నికల్లో విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 13 : మునిసిపల్ ఎన్ని కల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయం లభిం చడంతో తన బాధ్యత మరింత పెరిగిందని సీఎం రేవంత్‌రె డ్డి అన్నారు. రెండేళ్ల ప్రజా పాలన, పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలి పారని శు క్రవారం 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొ న్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకిత మవుతూ భవిష్యత్తులో ప్రతి మునిసిపాలిటీ, కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. "రాష్ట్రంలోని 7 మునిసిపల్ కార్పొరే షన్లు, 116 మునిసిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం. పార్టీ పట్ల వారికున్న అనంతమైన అభిమానానికి నిదర్శనం. పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల దరి చేర్చిన ప్రతి కార్యకర్తకూ ఈ విజయాన్ని అంకితమిస్తున్నాం" అని సీఎం తెలిపారు.

చేతిలో కలం ఉంటే ఏదైనా రాయొచ్చా 2

టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాకు షాక్ 2

బెల్లంపల్లిలో పుంజుకున్న కారు 8

గజ్వేల్, సిరిసిల్లలో బీఆర్ఎస్ గెలుపు 9

# చేతిలో కలం ఉంటే ఏదైనా రాయొచ్చా?

## పత్రికా స్వేచ్ఛకు పరిమితులుండవా?



కేఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 14.02.2026

.......................................

**విన్నది** విన్నట్లుగా, తెలిసింది తెలిసినట్లుగా, చూసింది చూసినట్లుగా పత్రికా విలేకరి రాయవచ్చా?.. అలా రాయడం అన్ని సందర్భాల్లో చట్టరీత్యా సాధ్యం కాదు. నిజాన్ని పాఠకులకు తెలియజేయడం జర్నలిస్టుల నైతిక బాధ్యత. రానీ రుజువుకు నిలవని నిజాలను చెప్పినందువల్ల కోర్టు సంబంధమైన చిక్కులు ఎదుర్కోవలసి వస్తుంది. పరువు నష్టం కేసులను ఎదుర్కోవలసి వస్తుంది.

### పరువు నష్టం ప్రమాదం...

' శ్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో సర్పంచ్ రూ.50 వేల రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు ఉప సర్పంచ్ ఆరోపించారు. సర్పంచ్ పదవిలో కొనసాగడానికి ఆయన అనర్హుడని, ఆయనకు గ్రామంలో ఐదుగురు స్త్రీలతో వివాహేతర సంబంధం ఉందని కూడా ఉప సర్పంచ్ ఆరోపించారు.' ఇలాంటి వార్తలను విలేకరులు తరచుగా రాస్తుంటారు. విలేకరుల సమావేశం జరిపి ఆరోపణలు చేస్తే అన్ని పత్రికలు ప్రచురిస్తాయి. ఉప సర్పంచ్ మాటలను యథాతథంగా కొందరు ప్రచురిస్తారు. ఆ ఆరోపణలను మరికొందరు తమ భాషలో మార్చి రాస్తారు.

పత్రికలకు, విలేకరులకు, మామూలు ప్రజలకు విమర్శించే హక్కు , అధికారం ఉన్నాయి. కానీ అబద్దాలు చెప్పే అధికారం , తిట్టే హక్కు ఎవరికీ లేవు. సర్పంచ్ పనితీరును ఉపసర్పంచ్ విమర్శించవచ్చు. కానీ నిరాధారమైన నిందలు వేయడానికి వీల్లేదు. సర్పంచ్ పై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని రుజువైతే ఉప సర్పంచ్‌తో సహా అందరిపైనా పరువు నష్టానికి పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాక క్రిమినల్ డిఫమేషన్ నేరానికి ప్రాసిక్యూట్ చేసి జైలుకు కూడా పంపడానికి అవకాశాలున్నాయి. ఇలాంటి వ్యాజ్యాల్లో, లిటిగేషన్లలో చిక్కుకోకుండా, విలేకరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పత్రికా స్వేచ్ఛను ఏ పరిమితులూ లేకుండా వాడితే ఎలాంటి ప్రమాదాలు ఎదురవుతాయో తెలుసుకోవాలి. మన రాతలే మనల్ని రక్షిస్తాయి..అలాగే మన రాతలే మనల్ని శిక్షిస్తాయి.

### చెప్పినవన్నీ రాయాలా?

విలేకరుల సమావేశంలో చెప్పినంత మాత్రాన ఎవరో చెప్పిన మాటలన్నీ రాయాల్సిన అవసరం లేదు. అతను చెప్పిన మాటల్లో నిజం ఎంత ఉందో, అతన్నే వివరంగా అడిగి గ్రహించాలి. చెప్పిన విషయాలు నిజాలని అనిపించకపోతే రాయాల్సిన అవసరం లేదు. నిజాలని భావించడానికి తగిన ఆధారాలను అడిగి తెలుసుకోవాలి. శ్మశాన వాటిక అభివృద్ధికి ఎంత డబ్బు కేటాయించారు? అంచనా ఖర్చు ఎంత? రూ.50 వేల రూపాయలు ఎక్కడ నుంచి సర్పంచ్‌కు చేరాయి.? అందుకు సాక్ష్యం చెప్పిందెవరు? లిఖిత ఆధారాలున్నాయా? రూ.50 వేల రూపాయలు మాయం అయ్యేవరకు ఉప సర్పంచ్‌కు ఎందుకు తెలియలేదు? ఎప్పుడో గతంలో అవినీతి, అక్రమం జరిగి ఉంటే ఉప సర్పంచ్ ఇవాళే ఎందుకు చెబుతున్నారు? ఇవన్నీ నిజాలను నిగ్గు తేల్చే ప్రశ్నలు..

ఈ విధంగా ఆధారాలతో సహా వివరాలన్నీ తెలుసుకున్న తర్వాత ఆ వార్తను జాగ్రత్తగా రాయాలో , అసలు రాయవద్దో అన్నది తేల్చుకోవాలి.
ఉదాహరణకు..ఇలా...
శ్మశానవాటిక అభివృద్ధి పనుల్లో అంచనాలకు మించి ఖర్చు చేశారని ఉప సర్పంచ్ ఆరోపించారు. నాసిరకం సిమెంట్ వాడారని, ఇసుక ఎక్కువగా కలిపారని, ఇందు వల్ల ప్రజాధనం వృథా అయిందని విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ ఆరోపించారు..ఈ విధంగా ఆధారాల్లేని ఆరోపణల తీవ్రతను తగ్గించి, అక్రమం జరిగిందేమోనన్న అనుమానాన్ని సమంజసమైన రీతిలో కలిగించడం బాధ్యతాయుతమైన వార్త రచన అనిపించుకుంటుంది. సద్విమర్శ చేశామన్న తృప్తి మిగులుతుంది. తెలిసిన విషయాన్ని ప్రజలకు చేరవేశామన్న బాధ్యతను నెరవేర్చినట్లవుతుంది. కోర్టుల్లో కేసులను ఎదుర్కొనే సందర్భంలో సరియైన రక్షణ ఏర్పర్చుకున్నట్లవుతుంది.

### పత్రికా స్వేచ్ఛ....

పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణం. పరువు ప్రతి వ్యక్తికి ప్రాణప్రదం. ఒక్కోసారి పరువు ప్రాణం కన్నా ముఖ్యం. నిందలు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ప్రతి వ్యక్తికి ప్రతిష్ట ఆస్తివంటిది. వ్యక్తిగత విషయాలు గుట్టుగా దాచుకోవడం కూడా ఒక హక్కు. ప్రతి వ్యక్తికి సగౌరవంగా జీవించే హక్కు ఉందని భారత రాజ్యాంగా ఆర్టికల్ 21లో గుర్తించింది. పరువు హక్కు, వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా, గుట్టుగా సాగించే హక్కు ఈ ప్రాథమిక హక్కునుంచే లభించాయి. వాక్ స్వాతంత్ర్యం అందరికీ ఉన్న మరో ప్రాథమిక హక్కు. భావాలను తెలిపే హక్కు ఉంది. అభివ్యక్తి స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం,భావ ప్రకటన స్వేచ్ఛ అని దీన్నంటున్నాం. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయంలోని ఆర్టికల్ 19(1) పౌరులందరికీ వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యం ఇచ్చింది. వాక్ స్వాతంత్ర్యం అంటే మాట్లడటం, రాయడం, ముద్రించడం, చిత్రించడం, పాడటం ఈవిధంగా ఏ సాధనాలైనా, మార్గాలైనా ఉపయోగించి ఒకరి భావాలను మరొకరికి తెలపడం అని అర్థం. మన భావాలను చెప్పడానికే కాదు ఇతరుల భావాలను తెలపడానికి కూడా వాక్ స్వాతంత్ర్యం ఉంది. సాధారణంగా మరొకరి భావాలను, మాటలను విలేకరి పత్రికల్లో వార్తలుగా రాస్తుంటాడు. అది కూడా స్వేచ్ఛలో భాగమే. వాక్ స్వాతంత్ర్యం అన్నారే కానీ పత్రికా స్వాతంత్ర్యం అని రాజ్యాంగంలో పేర్కొనలేదు. వాక్ స్వాతంత్ర్యంలోనే పత్రికా స్వాతంత్ర్యం ఇమిడి ఉందని సుప్రీం కోర్టు కూడా అనేక సందర్భాల్లో వివరించింది. సుప్రీంకోర్టు చెప్పేది శాసనంతో సమానం. ఏదైనా ప్రచురించకుండా ఉండే హక్కు, రాయకుండా ఉండే హక్కు కూడా పత్రికా స్వేచ్ఛలో ఇమిడి ఉన్నాయి. ఫలానా వార్త వేసి తీరాలని ఒత్తిడి చేయడం, చేయకూడదటం ఈ స్వేచ్ఛకు భంగమే అవుతుంది.

### పత్రికా స్వేచ్ఛ..పరిమితులు

పత్రికా స్వేచ్ఛ అపరిమితమైనదేమీ కాదు. సమాజ శ్రేయస్సు కోసం, వ్యక్తి హక్కుల రక్షణ కోసం పత్రికా స్వేచ్ఛకు పరిమితులుంటాయి. పత్రికలో వార్తలను ప్రచురించేముందు మరెవరికో ప్రీ సెన్సార్ షిప్ ఉండటానికి వీల్లేదు. కానీ విలేకరి రాసే వార్తలో తప్పులను సరిచేసి అవసరమైన మేరకు సంపాదకుడు ప్రచురిస్తారు. దీన్ని సెన్సార్‌షిప్ అనరు. ఎడిటింగ్ అంటారు.

### రాయకూడని అంశాలు

దేశ భద్రతలకు, ప్రాదేశిక సమగ్రతకు భంగం కల్గించే వార్తలు, వ్యాసాలు విదేశాలతో మన దేశానికి ఉన్న సత్సంబంధాలు చెడగొట్టే విధంగా వార్తలు.. సమాజంలో అశాంతి రేకెత్తించే వార్తలు..అశ్లీల రచనలు, ఉద్రేకం కల్గించే రచనలు..కోర్టులను నిందించే రచనలు ..నేరాలను ప్రోత్సహించే రీతిలో రచనలుచేయకపోవడమే మంచిది

.......................................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

.......................................

# టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాకు షాక్

## జింబాబ్వే సంచలన విజయం

**కొలంబో:** టీ20 వలర్డ్‌కప్(ు20 ఔశీతీశ్రీస జబజూ)లో సంచలన నమోదు అయ్యింది. కొలంబోలో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 23 రన్స్ తేడాతో జింబాంబే విక్టరీ కొట్టింది. జింబాబ్వే క్రికెటర్లు అద్భుతమైన ఆటను ప్రదర్శించారు. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 రన్స్ చేసింది. జింబాబ్వే ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ అత్యధికంగా 64 రన్స్ స్కోరు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు ఉన్నాయి. జింబాబ్వే బ్యాటర్లలో మరుమని 35, ర్యాన్ బర్ల్ 35, సికందర్ రాజా 25 రన్స్ స్కోరు చేశారు. జింబాబ్వే 15 ఓవర్లలో వికెట్ నష్టానికి 125 రన్స్ చేసి భారీ స్కోరు దిశగా అడుగులు వేసింది. కానీ ఆసీస్ బౌలర్లు రాణించడంతో చివరి అయిదు ఓవర్లలో జింబాబ్వేకు 44 రన్స్ మాత్రమే వచ్చాయి. జింబాబ్వే విసిరిన టార్గెట్‌ను అందుకునే క్రమంలో ఆస్ట్రేలియా చేతులెత్తేసింది. అనూహ్య రీతిలో ఓటమిని ఎదుర్కొన్నది. 19.3 ఓవర్లలో 146 రన్స్ చేసి ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మాట్ రెన్‌షా 65, మ్యాక్స్‌వెల్ 31 రన్స్ చేశారు. జింబాబ్వే బౌలర్లలో ముజర్‌బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3 వికెట్లు తీసుకున్నారు. చేజింగ్‌లో కేవలం 29 రన్స్‌కే నాలుగు వికెట్లు కోల్పోయింది ఆస్ట్రేలియా.



ఆ తర్వాత అయిదో వికెట్‌కు మ్యాక్స్‌వెల్, రెన్‌షా 77 రన్స్ జోడించారు. కానీ ఆసీస్ మేటి బ్యాటర్లు జట్టుకు విజయాన్ని అందించలేకపోయారు. 4 ఓవర్లలో 17 రన్స్ ఇచ్చి 4 వికెట్లు తీసుకున్న ముజరబానీ .. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. టీ20 క్రికెట్‌లో అతను వంద వికెట్లు తీసుకున్న బౌలర్‌గా నిలిచాడు.

జనోదయ



## ఘన్పూర్ మున్సిపాలిటీ

# రూపురేఖలు మార్చేస్తా

- ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోను
- ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతోనే బుద్ధి
- నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యం
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం



**జనోదయ, స్టేషన్ ఘన్పూర్**

రాబోయే రెండేళ్లలో రూ.100 కోట్ల నిధులతో స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీనీ రూపురేఖలు మార్చేస్తానని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి స్పష్టం చేశారు. అలాగే ప్రతి వార్డుకు అభివృద్ధి పనులకు 2 కోట్ల రూపాయలు మంజూరు చేస్తారని తెలిపారు. మునిసిపల్ ఎన్నికలు ఫలితాలు ప్రకటించిన అనంతరం ఎమ్మెల్యే ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కొత్తగా ఏర్పడిన స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ మొట్టమొదటి ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే అన్నారు.

### కాంగ్రెస్ విజయదుందుభి...

స్టేషన్ఘన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18స్థానాలకు 13స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగింది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ మెజారిటీతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు.

### ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోను

ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసిన చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు వెళ్ళానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్‌ను మున్సిపాలిటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి మరో 50కోట్ల నిధులు మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

### ప్రజలకు కృతజ్ఞతలు...

ఘనపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం విశేష కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించిన మున్సిపాలిటీ ప్రజలకు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

> ‘ రాబోయే రెండేళ్లలో రూ.100 కోట్ల నిధులతో స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీనీ రూపురేఖలు మార్చేస్తానని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి స్పష్టం చేశారు. అలాగే ప్రతి వార్డుకు అభి వృద్ధి పనులకు 2 కోట్ల రూపాయలు మంజూరు చేస్తారని తెలిపారు. మునిసిపల్ ఎన్నికలు ఫలి తాలు ప్రకటించిన అనంతరం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కొత్తగా ఏర్పడిన స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ మొట్టమొదటి ఎన్నికల్లో ప్రతి పక్షాలకు ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే అన్నారు.

## మానవత్వం చాటుకున్న

# మేముసైతం స్వచ్ఛంద సంస్థ



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 13:**

పట్టణంలోని పాత బస్టాండ్ రాజీవ్ నగర్‌లో మాటేటి రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా మృతుని కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయి అనాథగా మారింది.బాధిత కుటుంబానికి పట్టణానికి చెందిన మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థ కాలనీ వాసుల సహకారంతో 32 వేల రూపాయలు విరాళాలు సేకరించి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు భూబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలు, అభాగ్యులకు తమ సంస్థ నిరంతరం అండగా ఉంటుందన్నారు. అనారోగ్యంతో బాధపడు తున్న నిరుపేదలకు తనవంతు సహాయంగా అనేక మందికి అండగా నిలిచామ న్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, కాలనీ పెద్దలు బోరిగం వెంకటేష్, జక్కని సత్యనారాయణ, పత్తిపాక రాజయ్య, గాదంగి రాజయ్య, ముదాం నారాయణలు పాల్గొన్నారు.

# కేకే ఓసీపీలో చోరీ యత్నం







**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 13:**

ఏరియా లోని కేకే ఓసిపిలో గురువారం రాత్రి బదిలీలో చోరీ యత్నం కలకలం రేపింది. గురువారం రాత్రి బదిలీలో కేకే ఓసీలో కేబుల్ దొంగతనం చేయటానికి పట్టణంలోని చెంచు కాలనికి చెందిన ఇద్దరు వ్యక్తులు రాగా వారిని గమనించిన ఎస్అండ్ పిసి ఎంటిఎఫ్ సిబ్బంది వారిని గమనించి వెంబడించి ఒకరిని పట్టుకోగా మరొకరు పారిపోయారు. దొరికిన వ్యక్తిని విచారించగా దొంగతనానికి వచ్చామని చెప్పగా నిందితుని నుండి కేబుల్ కట్ చేయుటకు సంబంధించిన ఆయుధాలు , పవర్ డిటెక్టర్ స్వాధీనం చేసుకొని పోలీసులకు సమాచారం అందించారు.ఈ మేరకు ఎస్ అండ్ పిసి సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తి చేస్తున్నట్లు పట్టణ ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

# ఘనంగా మహా శివోత్సవం ఏర్పాట్లు

## రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా అరుణాచలేశ్వరుని కళ్యానోత్సవం

## ప్రతేకంగా 10800 లింగాలు ఏర్పాటు

## భక్తుల సౌకర్యర్థం ప్రత్యేక ఏర్పాట్లు



**జనోదయ : డి హీరేహాళ్ (అనంతపురం నగరం) ఫిబ్రవరి 13**

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో నగరంలో మహాశివరాత్రి రోజున మహా శివోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఐఐసి డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. రాంనగర్‌లోని శివ మహోత్సవం సభా ప్రాంగణం వద్ద శుక్రవారం చల్లా లక్ష్మీప్రసాద్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణాచలేశ్వరుని కళ్యాణం ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా జరుగుతోందన్నారు. అనంతపురం జిల్లాలోనే తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నర్మద నదిలోని రాళ్ళతో ప్రత్యేకంగా శివలింగాలను తయారు చేయించామన్నారు. 10800 శివలింగాలతో భక్తులచే అభిషేకం జరుగుతుందన్నారు. అరుణాచలేశ్వరుని కళ్యాణం కనులారా తిలకించాలని భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పాస్‌ల పంపిణీ చేసామన్నారు. భక్తుల నుండి వస్తున్నా స్పందన చూసాక, ముందుగా అనుకున్న 10800 శివలింగాలకు అందనంగా మరో ఐదువేల శివలింగాలను సిద్ధం చేశామని లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. అభిషేకానికి కావలసిన పూజా సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. భక్తుల కోసం అల్పాహారం, త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. అరుణాచలేశ్వరుని కళ్యాణోత్సవ అనంతరం, అరుణాచల దేవస్థాన ఆచారం ప్రకారం ఏక హారతి, నక్షత్ర హారతి, నందిహారతి లాంటి అనేక హారతులతో పాటు మహా మంగళహారతి కార్యక్రమం ఉంటుందని ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా నాయకుడు కురుబ నారాయణస్వామి పాల్గొన్నారు.

# ముున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు

**-వచ్చే హైదరాబాద్ ఎన్నికలకు సిద్ధం.. చిర్రా రవీందర్ యాదవ్**



**జనోదదయ : శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికలలో భారాస పార్టీ మంచి ఫలితాలు సాధించిందని శేరిలింగంపల్లి యువ నాయకుడు, భారాస సీనియర్ నేత, ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. గులాబీ సైనికులు వీరోచితంగా పోరాడి పార్టీకి గౌరవప్రదమైన విజయాలు సాధించారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను అడ్డుకున్నామని, కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిందని ఆయన ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని సాధించిన గెలుపు నిజమైన గెలుపు కాదన్నారు. అయినప్పటికీ గులాబీ కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొని 750 పైగా వార్డులలో విజయం సాధించారని వెల్లడించారు. ఈ ఎన్నికలలో సాధించిన విజయంతో కాం గ్రెస్ నేతల విమర్శలకు సమాధానం ఇచ్చామని, డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికీ నిలవవని అన్నారు. వచ్చే హై దరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో గట్టి పోటీ ఇస్తామని, అన్ని డివిజన్‌లలో భారాస జెండా ఎగురవేయడానికి కృషి చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 13:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్కెసిఓఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒ నిర్వహించడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అధిక ధరలకు సిగరెట్ల విక్రయం

## చర్యలు ఏవి?

**జనోదయ, హనుమకొండ, ఫిబ్రవరి 13:**

కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై అధిక పన్నులు విధిస్తూ, నియంత్రణలను కఠినతరం చేస్తూ అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ వరంగల్ నగరంలో సిగరెట్ల విక్రయాల్లో నియంత్రణ లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో సిగరెట్లు ముద్రిత ధర (ఎంఆర్‌పీ)కు అందుబాటులో లేకపోవడం, వినియోగదారుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా హోల్‌సేల్ స్థాయిలో సరఫరా లోపాలు ఉన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా రిటైల్ వ్యాపారులకు సరుకు అధిక ధరలకు అందుతోందని, దాంతో ఒక్కో ప్యాకెట్‌పై రూ.35 నుంచి రూ.45 వరకు అదనంగా విక్రయాలు జరుగుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. ఫలితంగా సాధారణ కొనుగోలుదారులపై అదనపు భారం పడుతోంది. గతంలో కరోనా కాలంలో చిరు వ్యాపారులు ఒక్కో సిగరెట్‌పై రూ.2 అదనంగా అమ్మినందుకు సేల్స్ ట్యాక్స్ అధికారులు దాడులు నిర్వహించి, ఒక్క షాపుకు రూ.10 వేల వరకు జరిమానాలు విధించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే ప్రస్తుతం అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖలు




స్పందించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. బిల్లులు లేకుండా విక్రయాలు, అధిక ధరల వసూళ్లపై అధికార యంత్రాంగం తనిఖీలు చేపట్టి స్పష్టత తీసుకురావాలని, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలని నగరవాసులు కోరుతున్నారు.

# క్యాతనపల్లి విజేతలు వీరే



**జనోదయ మందమర్రి ఫిబ్రవరి 13:**

క్యాతనపల్లి మున్సిపాలిటీలోని మొత్తం 22 వార్డుల్లో 10 వార్డుల్లో బిఆర్ఎస్, 7 వార్డుల్లో కాంగ్రెస్, 4 వార్డుల్లో సిపిఐ, ఒకరు స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. శుక్రవారం ఆర్కేసిఓఏ క్లబ్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సిబ్బంది పకడ్బందీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొత్తం 22 వార్డుల్లో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు 1 వ వార్డులో సాంబయ్య (సిపిఐ), 2వ వార్డులోపుల్లూరి కళ్యాణ్ (కాంగ్రెస్),3వ వార్డులో మంతెన మల్లమ్మ ,(కాంగ్రెస్) 4వ వార్డులో శశికుమార్ (బిఆర్ఎస్), 5 వ వార్డ్‌లో రమేష్ (కాంగ్రెస్), 6వ వార్డ్ లో మద్దెల శంకరయ్య (సిపిఐ),7వ వార్డ్‌లో గుర్రం శ్రీను (స్వతంత్ర), 8వ వార్డ్‌లో ముని (సిపిఐ), 9వ వార్డ్‌లో , భీమ మల్లేష్ (కాంగ్రెస్),10వ వార్డ్‌లో వీణవంక శ్రీనివాస్ (బిఆర్ ఎస్), 11వ వార్డ్‌లో , భూమా గౌడ్ (బిఆర్ఎస్),12వ వార్డ్‌లో రాజమ్మ (కాంగ్రెస్), 13వ వార్డ్ లో మంజుల (బిఆర్ఎస్),



14 వ వార్డ్‌లో కొప్పి రాజశేఖర్ (బిఆర్ఎస్),15 వ వార్డ్ లో ఆర్నె సంధ్య (బిఆర్ఎస్), 16వ వార్డ్ లో గండమాల కృపానందం (బిఆర్ఎస్)17వ వార్డ్‌లో గోడిసెల సంధ్యారాణి (బిఆర్ ఎస్),18వ వార్డ్‌లో పల్లె శ్రీదేవి (కాంగ్రెస్), 19వ వార్డ్‌లో రంగరాజు లక్ష్మి (బిఆర్ఎస్), 20 వ వార్డ్‌లో కూతురు ప్రభాకర్ (కాంగ్రెస్),21వ వార్డ్‌లో బబ్బెర స్వర్ణలత (బిఆర్ఎస్) 22 వ వార్డ్‌లో మిట్టపల్లి సరిత (సిపిఐ)లు విజయం సాధించారు.



# క్యాతనపల్లిలో చక్రం తిప్పిన సుమన్

**- చతికిల పడిన చేయి-**

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 13:**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చక్రం తిప్పి బిఆర్ఎస్, సిపిఐ కూటమి విజయం సాధించేలా రాజకీయ వ్యూహాలను అమలు చేయడంతో కూటమి భారీ విజయం సాధించింది. మొత్తం 22 వార్డులకు గాను కూటవిం అభ్యర్థులు 14 స్థానాలు సాధించి, మ్యాజిక్ ఫిగర్ 12 దాటి అధికారం చేజిక్కించుకున్నారు. ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుండి మున్సిపాలిటీలో ప్రత్యేకంగా రాజకీయ వ్యూహాలు అమలు చేస్తూ అన్ని తానై దగ్గరుండి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. అభ్యర్థుల ఎంపిక నుండి మొదలు ప్రచారం వరకు అన్ని తానై వార్డులలో ఇంచార్జీలను నియమించి ప్రణాళిక ప్రకారం ప్రచారం చేపట్టి అభ్యర్థులు, ఇంచార్జీలు, వార్డ్ సీనియర్ నాయకులు సమన్వయంతో పనిచేసేలా దిశా నిర్దేశం చేసి కూటమి అభ్యర్థులను విజయ తీరాన నిలిపారని చెప్పవచ్చు.

**చక్రం తిప్పిన సుమన్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం అనంతరం ఎలాగైనా మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించి తన పట్టు నిరూపించు కోవాలని చెన్నూరు మాజి ఎమ్మెల్యే బాల్క సుమన్ రాజకీయ వ్యూహాలకు పదును పెట్టారు. దీనిలో భాగంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి క్యాతనపల్లి పరిధిలోని తన నివాసంలో అందుబాటులో ఉంటూ అభ్యర్థుల ప్రకటన, సిపిఐ పార్టీ తో పొత్తు ఖరారులో కీలకంగా వ్యవహరించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి అనంతరం ఎలాగైనా తన రాజకీయ ప్రత్యర్థి పార్టీ పై విజయం సాధించేలా రాజకీయ చతురత ప్రదర్శిస్తూ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వం పై విమర్శల పదును పెట్టడం, ప్రచారంలో దూకుడుగా వ్యవహరించడం, ఇదే సందర్భంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రజల మద్దతును కూడగట్టి ఎన్నికల్లో విజయం సాధించారు.

**కలిసి వచ్చిన పొత్తు**

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐ తో పొత్తు పెట్టుకోగా క్యాతనపల్లిలో మాత్రం పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా మారింది క్యాతనపల్లి మున్సిపాలిటీలో సిపిఐ పార్టీతో టీఆర్ఎస్ నాయకులు పొత్తు కుదుర్చుకొని కూటమిగా ఎన్నికల బరిలో నిలిచారు. మొత్తం 22 వార్డుల్లో ఆరు వార్డుల్లో సిపిఐ అభ్యర్థులకు కేటాయించగా మిగిలిన వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులు



బరిలో నిలిచారు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ప్రత్యేక ప్రణాళికతో ఎలాగైనా విజయం సాధించారని లక్ష్యంతో కూటమి అభ్యర్థులు ప్రచారం చేస్తూ ముందుకు నడిచారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి కార్మికుల ఓటర్లు అధిక సంఖ్యలో ఉండటంతో సింగరేణిలో గుర్తింపు సంఘంగా సిపిఐ అనుబంధ ఏఐటియుసి యూనియన్ ఉండగా, బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల్లో ఆదరణ ఉండగా రెండు యూనియన్లు కలయికతో మున్సిపాలిటీలో విజయం సాధించేలా బాల్క సుమన్ రాజకీయ వ్యూహాలు అమలు చేశారు. దీనికి తోడు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య క్యాతనపల్లి నివాసి కాగా గతంలో క్యాతనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ఉండటం పట్టణంలో ప్రజల్లో పట్టు ఉండటం దీనికి తోడు అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో బాల్క సుమన్, సిపిఐ నాయకులు సఫలీకృతం కావడంతో మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సిపిఐ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు.




# కరీంనగరంలో వికసించిన కమలం

**జనోదయ, గంగాధర ఫిబ్రవరి 13:**

కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికల్లో నగర రాజకీయాల్లో కీలకమైన మార్పు చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనంలా దూసుకెళ్లి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని నగరంలో తన బలాన్ని స్పష్టంగా చాటుకుంది. మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 29 డివిజన్లలో విజయం సాధించడం ద్వారా ప్రధాన రాజకీయ శక్తిగా అవతరించింది.

ఎన్నికల ఫలితాలు చూస్తే నగర ప్రజలు మార్పును కోరుకున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అభివృద్ధి, పారదర్శక పాలన, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలు బీజేపీకి అనుకూలంగా పనిచేశాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంతో పోలిస్తే బీజేపీకి వచ్చిన ఆదరణ నగర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారి తీసే అవకాశముందని భావిస్తున్నారు.

అదే సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వంటి ఇతర పార్టీలకు కూడా కొన్ని డివిజన్లలో విజయం లభించినప్పటికీ, మొత్తం ఫలితాల్లో బీజేపీ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. స్వతంత్ర అభ్యర్థులు కూడా పలుచోట్ల గెలుపొందడం ద్వారా స్థానిక స్థాయిలో వ్యక్తిగత గుర్తింపు, ప్రజల నమ్మకం ఎంత ముఖ్యమో మరోసారి రుజువైంది.మొత్తంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలు బీజేపీకి మైలురాయిగా నిలిచాయి. ఈ విజయం భవిష్యత్తులో నగర పాలనపై, రాజకీయ దిశపై ప్రభావం చూపే



అవకాశముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తే ఈ విజయం మరింత బలపడుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

### రెండేళ్ల ప్రజా పాలనకు

# ప్రజల ఆమోద ముద్ర

**ప్రజా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**జనోదయ:హైదరాబాద్:**



మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడమే అజెండాగా పెట్టుకున్న శక్తులకు ఈ ప్రజా తీర్పు ఓ చెంప దెబ్బ అని వాఖ్యానించారు. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న మా ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ గెలుపు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లోనూ ఇతర రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతామన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా, అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు.... ఈ ఎన్నికల్లో విజయం కోసం ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గ నిర్దేశ నంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

జనోదయ



# పెద్దపల్లిలో మంత్రి దుద్దిళ్ల హవా

**ఒక కార్పొరేషన్,మూడు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ ఆధిపత్యం**

**సత్తాచాటిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**పెద్దపల్లిలో ఫలించిన విజయరమణారావు వ్యూహం**

**సుల్తానాబాద్,మంథనిలో కాంగ్రెస్ జోరు కొనసాగింపు**

**జనోదయ,పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించాయి.ఒక కార్పొరేషన్,మూడు మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించడం ద్వారా పార్టీ జిల్లాలో తన రాజకీయ బలం మరోసారి నిరూపించుకుంది. ఈ ఫలితాలు ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కాంగ్రెస్ పటిష్ట స్థితిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి.

**రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ ఆధిపత్యం**

జిల్లాలో అతిపెద్ద పట్టణ ప్రాంతమైన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో 60 డివిజన్లకు గాను కాంగ్రెస్ 38 డివిజన్లలో విజయం సాధించింది.ఈ ఫలితం కార్పొరేషన్‌పై పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని చాటుతోంది.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయడం విజయానికి దోహదపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రా యపడుతున్నారు. కార్పొరేషన్‌లో మేయర్ పదవి కాంగ్రెస్ ఖాతాలో చేరే పరిస్థితులు నెలకొన్నాయి.

**పెద్దపల్లి మున్సిపాలిటీలో విజయరమణారావు వ్యూహం**

పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 వార్డులకు గాను కాంగ్రెస్ 27 వార్డులు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేపట్టిన విస్తృత ప్రచారం,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, స్థానిక సమస్యలపై తీసుకున్న చొరవ ఈ ఫలితాల్లో ప్రతిబింబించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ము న్సిపల్ చైర్మన్ పదవి కూడా కాంగ్రె స్ దక్కే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**సుల్తానాబాద్,మంథనిలో కాంగ్రెస్ జోరు**

సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 12 వార్డులు కాంగ్రెస్ ఖాతాలో చేరగా,మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు గాను 11 వార్డులు గెలుచుకుంది. గ్రామీణ--పట్టణ సమీకరణాల్లో పార్టీ





సమన్వయం,స్థానిక నాయకత్వం బలంగా పనిచేసినట్లు ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

**రాజకీయ పరిణామాలకు దిశానిర్దేశం**

ఒక కార్పొరేషన్,మూడు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లాలో తన రాజకీయ ముద్రను బలంగా వేసింది.మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో జిల్లా స్థాయిలో అభివృద్ధి,పరిశ్రమల ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు ప్రజల్లో సానుకూల ప్రతిస్పందనకు దారి తీసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఫలితాలు రాబోయే రాజకీయ పరిణామాలకు దిశానిర్దేశం చేయనున్నాయని రాజకీయ వర్గాలు అంచ నా వేస్తున్నాయి.జిల్లా రాజకీయ సమీకరణాల్లో కాంగ్రెస్ పట్టు మరింత బలపడిందనే సంకేతాలను ఈ ఎన్నికల తీర్పు స్పష్టంగా తెలియ జేస్తోంది.

# మాతా, శిశు మరణాలపై నిర్లక్ష్యం వద్దు

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**జనోదయ: డి హీరేహాళ్ (అనంతపురం)ఫిబ్రవరి 13**

జిల్లాలో ఏ ఒక్క మాతా, శిశు మరణాలు జరగరాదని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అక్టోబర్ - డిసెంబర్, 2025 లో జరిగిన మాతా, శిశు మరణాలపై త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.హీరేహాల్ పిహెచ్సి పరిధిలోని కురుబ కాలనీకి చెందిన తస్లిం భాను (24), వజ్రకరూర్ మండలం గడేహోతురు పిహెచ్సి పరిధిలో వై.కవిత (23), శెట్టూరు పిహెచ్సి పరిధిలోని అంబిక (17), బెలుగుప్ప పిహెచ్సి పరిధిలోని ఎం.గంగమ్మ (27), అనంతపురం నగరంలోని మంగళవారి కాలనీ పిహెచ్సి పరిధిలోని డి.వాణి (23), కనేకల్లు మండలంలోని గరుడచేడు పిహెచ్సి పరిధిలోని గంగమ్మ (26)లకు సంబంధించి 6 మాతృ మరణాలపై కూలంకుశంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే నెలల్లో మాతృ మరణాలకు సంబంధించి ఒక కేసు దొరికినా ఎటువంటి దయాదాక్షిణ్యం చూపించమని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గడేహోతురు పిహెచ్సి పరిధిలో వై.కవిత మాతృ మరణానికి సంబంధించి నర్స్, డాక్టర్, అనస్తీసియా డాక్టర్, డ్యూటీ డాక్టర్, గైనిక్, 108 సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరైన సమయంలో తగిన చర్యలు తీసుకోవడం లేదని, సరిగా పనిచేయని అందరికీ మెమోలు జారీ చేయాలన్నారు. ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్లు ఆ సమయంలో ఎమర్జెన్సీ లేకపోతే డెలివరీ రూమ్ లో ఉండాలన్నారు. శెట్టూరు పిహెచ్సి పరిధిలోని అం



బిక మరణానికి సంబంధించి అంగన్వాడి వర్కర్, హెల్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత సూపర్వైజర్ పై కూడా చర్యలు చేపట్టాలన్నారు. అనుమానిత కేసులపై హెల్త్ ఎడ్యుకేటర్లతో, వైద్య సిబ్బందితో పేషెంట్, వారి కుటుంబ సభ్యులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.గర్భవతిగా నమోదైనప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఐఓ నాగశశిభూషన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిసిహెచ్ఎస్ డా. ఎల్లప్ప, గైనకాలజీ హెచ్ఓడి, ఆయా మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సి పాలిటీ ఎన్నికలలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. తొర్రూరు, మహబూబాబాద్ లలో మినహా మిగతా మున్సిపాలిటీలలో పూర్తి విజయాన్ని కట్టబెట్టా రు. జనగామ, మానుకోట, కేసముద్రం, వర్ధన్నపే టలలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లభించకపోవడంతో హంగ్ ఏర్ప డింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, నర్సంపేట, పరకాల, ములుగు, స్టేషన్ఘన్పూర్, డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజ యకేతనం ఎగరేసింది.

# పట్టణం..కాంగ్రెస్‌కు పట్టం

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ జోరు**

**తొర్రూర్‌లో బీఆర్ఎస్ హవా..**

**వన్ సైడ్‌ను అడ్డుకున్న బీఆర్ఎస్**

**త్రిముఖ పోటీ ఇవ్వలేకపోయిన బిజెపి**

**చైర్మన్ పదవులకు కీలకంగా మారిన ఇండిపెండెంట్ అభ్యర్థులు**

**జనోదయ, వరంగల్, ఫిబ్రవరి 13:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సి పాలిటీ ఎన్నికలలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. తొర్రూరు, మహబూబాబాద్ లలో మినహా మిగతా మున్సిపాలిటీలలో పూర్తి విజయాన్ని కట్టబెట్టారు. జనగామ, మానుకోట, కేసముద్రం, వర్ధన్నపే టలలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లభించకపోవడంతో హంగ్ ఏర్ప డింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, నర్సంపేట, పరకాల, ములుగు, స్టేషన్ఘన్పూర్, డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయకేతనం ఎగరేసింది.

**మున్సిపాలిటీల వారీగా వివరాలు...**

**నర్సంపేటలో...**

నర్సంపేట మున్సిపాలిటీలో కాం గ్రెస్ ప్రభంజనం కొనసాగింది. స్థా నిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తన పట్టును నిలబెట్టుకుంది. మొత్తం 30 వార్డు లకు గాను కాంగ్రెస్‌కు 20, బి ఆర్ ఎస్ 7, బిజెపి, సిపిఎం, ఇండిపెం డెంట్‌లు ఒక్కొక్క స్థానంలో గెలు పొందారు.

**వర్ధన్నపేటలో...**

వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 5, బిఆర్ఎస్‌కు 6, ఇండిపెండెంట్ అభ్యర్థి 1 గెలుపొందారు.

**తొర్రూరులో...**

తొర్రూర్ మున్సిపాలిటీలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయిన యశస్విని రెడ్డి తన ఆధిపత్యాన్ని కొన సాగించలేకపోయారు. 16 వార్డు లకు జరిగిన ఎన్నికల్లో 9 వార్డుల ను గులాబీ పార్టీ గెలుచుకోగా.. 7 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఈ రిజల్ట్ తో చైర్మన్ పదవి బిఆర్ఎస్ ఖాతాలోకి వెళ్ళింది.

**మరిపెడలో...**

మరిపెడ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బిఆర్ఎస్ 6, ఇండిపెండెంట్ లు 1 గెలిచారు.

**స్టేషన్ ఘన్పూర్ లో...**

నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు వరంగల్ ఎంపీగా ఉన్నటువంటి డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా చరిత్ర సృష్టించింది. మొత్తం 18 వార్డులకు గాను 13 స్థానాల్లో కాంగ్రెస్, 5 స్థానాల్లో బిఆర్ఎస్ విజయం సాధించాయి.

**జనగామలో...**

జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ 12, బిఆర్ఎస్ 13, సిపిఎం 1, ఇం డిపెండెంట్‌లు 4గురు విజయం సాధించారు.

**కేసముద్రంలో...**


ఇక్కడ కూడా నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డు లకు గాను కాంగ్రెస్ 8, బిఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించారు. ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లభిం చకపోవడంతో హంగ్ ఏర్పడింది.

**పరకాలలో...**

పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతిపక్ష ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికార పక్ష ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ల మధ్య హోరాహోరీ పోటీ జరిగింది. చివరగా అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ సాధించింది. మొత్తం 22 వార్డు లకు గాను కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 6, బిజెపి 3 స్థానాల్లో విజయం సాధించారు.

**భూపాలపల్లిలో...**

భూపాలపల్లి మున్సిపాలిటీలో గులా బీ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావుల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ నడిచింది.




చివరకు ఎన్నికల ఫలితాలలో 30 వార్డులకు గాను కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 10, బిజెపి 2, ఇతరులు 2 గెలుచుకున్నారు.

**ములుగులో...**

మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సి పల్ ఎన్నికలలో విజయ ఢంక మోగించింది. మొత్తం 20 వార్డు లకు గాను 12 కాంగ్రెస్, 4 బి ఆర్ఎస్, ఇతరులు 4 స్థానాలలో విజయం సాధించారు.

**డోర్నకల్‌లో...**

డోర్నకల్ లో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయినటువంటి రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధిం చింది. మొత్తం 15 వార్డులకు గాను 11 స్థానాలలో కాంగ్రెస్ విజయాన్ని అందుకోగా కేవలం 4 స్థానాలలో మాత్రమే బిఆర్ఎస్ గెలుపొందింది.

**మహబూబాబాద్‌లో...**

మహబూబాబాద్‌లో అత్యధికంగా 36 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ కేవలం 12 సీట్లను గెలుపొందగా.. 13 సీట్లలో బిఆర్ఎస్ పార్టీ గెలు పొందింది. వామపక్షాలకు చెందిన సిపిఐ, సిపిఎంలు ఒక్కొక్కరు 3 చొప్పున గెలుచుకోగా... బిజెపి 1, ఇండిపెండెంట్లు 5 మంది గెలు పొందారు.

**వన్ సైడ్‌ను అడ్డుకున్న బిఆర్ఎస్**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సి పల్ ఎన్నికలలో జనగామ మినహా మిగతా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అందులో ఇద్దరు మంత్రులు ఉండగా... మొ త్తం సీట్లను అధికార కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అందరూ భావించారు. కానీ బిఆర్ఎస్ పార్టీ అనూహ్యంగా జనగామ, మహబూ బాబాద్, కేసముద్రం, వర్ధన్నపేట, తొర్రూరు లలో గట్టి పోటీని ఇచ్చి వార్ వన్ సైడ్ కాకుండా చేసింది.

**త్రిముఖ పోటీ ఇవ్వలేకపోయిన బిజెపి...**

ఉమ్మడి వరంగల్ జిల్లా మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ఓటర్లు అధికం గా ఉంటారు అని, అందులో బిజెపికి అనుకూలంగా ఎక్కువ సీట్లు రావచ్చని, ప్రధానంగా త్రిముఖ పోటీ ఉండవచ్చని అందరూ భావించారు. కానీ అందుకు ప్రతికూలంగా బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తన ప్రభావం ఏమాత్రం చూపలేకపో యింది. కేవలం సింగిల్ డిజిట్ వార్డ్ లకే పరిమితమై త్రిముఖ పోటీ ఇవ్వలేకపోయింది.

**కీలకం కానున్న ఇండిపెండెంట్ లు...**

చైర్మన్ పదవులకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో హంగు ఏర్పడిన మూడు మున్సిపాలిటీలలో ఇండిపెండెంట్ లుగా గెలిచిన అభ్యర్థులు కీలకం కానున్నారు. కాంగ్రెస్, బిజెపిలో వారిని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంలో ముమ్మ రంగా ఉన్నారు. చైర్మన్ పదవుల ఏర్పాటుకు ముఖ్యంగా వారిని ప్రసన్నం చేసుకునేందుకు విపరీత ప్రయత్నాలు చేస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సి పల్ ఎన్నికలలో జనగామ మినహా మిగతా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అందులో ఇద్దరు మంత్రులు ఉండగా... మొ త్తం సీట్లను అధికార కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అందరూ భావించారు. కానీ బిఆర్ఎస్ పార్టీ అనూహ్యంగా జనగామ, మహబూ బాబాద్, కేసముద్రం, వర్ధన్నపేట, తొర్రూరు లలో గట్టి పోటీని ఇచ్చి వార్ వన్ సైడ్ కాకుండా చేసింది.


కొయ్యడ ప్రసన్న (1 వ వార్డు, బీ ఆర్ ఎస్)


(నిచ్చకోల వంశీ, 2వ వార్డు,స్వతంత్ర)


లక్కాకుల సౌజన్య (3 వ వార్డు, బీ ఆర్ ఎస్)


ఈట కమల (4 వ వార్డు, బీ ఆర్ ఎస్)


గోగర్ల స్వప్న (5 వ వార్డు, బీ ఆర్ ఎస్)


ఇప్ప కుమారస్వామి (26 వ వార్డు, కాంగ్రెస్)


బండారి స్రవంతి (31 వ వార్డు, బీ ఆర్ ఎస్)


సల్ల కృష్ణవేణి (6 వ వార్డు, బీ ఆర్ ఎస్)


దావ స్వాతి (7 వ వార్డు, కాంగ్రెస్)


నిజాముద్దీన్ (8 వార్డు, కాంగ్రెస్)


కాంపల్లి రాజం (9 వ వార్డు, బీ ఆర్ ఎస్)


దీకొండ పద్మ (10 వ వార్డు, కాంగ్రెస్)


బేతి శ్రావణ్ కుమార్ (27 వ వార్డు, కాంగ్రెస్)


నెల్లి హారిక (32 వ వార్డు, కాంగ్రెస్)


గాలి సుమలత (11 వ వార్డు, కాంగ్రెస్)


తిరుమల వాసు (12 వ వార్డు, బీ ఆర్ ఎస్)


దొంగల రాజకుమార్ (13 వ వార్డు, బీ ఆర్ ఎస్)


ఆసాది మధు (14వ వార్డు, బీ ఆర్ ఎస్)


చింతల వసంత (15 వ వార్డు, కాంగ్రెస్)


చిప్ప అర్చన (28 వ వార్డు, కాంగ్రెస్)


పోలు ఉమాదేవి (33 వ వార్డు, స్వతంత్ర)


మత్తమారి రాయమల్లు (16 వ వార్డు, స్వతంత్ర)


రాగం శెట్టి సత్యనారాయణ (17 వ వార్డు, కాంగ్రెస్)


బత్తుల అనిత(18 వ వార్డు, బీ ఆర్ ఎస్)


షేక్ సిమ్రాన్ (19 వ వార్డు, బీ ఆర్ ఎస్)


తాండ్ర స్రవంతి (20 వ వార్డు, బీ ఆర్ ఎస్)


మేడి పున్నం చంద్రు (29 వ వార్డు , కాంగ్రెస్)


రాజనాల రమేష్ (21 వ వార్డు, బీ ఆర్ ఎస్)


పీక ఎల్లబాయి (22 వ వార్డు, కాంగ్రెస్)


జంగం కల్పన (23 వ వార్డు, కాంగ్రెస్)


దామెర విజయలత (24 వ వార్డు, కాంగ్రెస్)


కంకటి ప్రణీత (25 వ వార్డు, కాంగ్రెస్)


సుకేశిని భరద్వాజ్ (30 వ వార్డు, స్వతంత్ర)


కొక్కుల రామ్మూర్తి (34 వ వార్డు, బిజెపి)


## రసవత్తరంగా

# బెల్లంపల్లి మునిసిపల్ ఎన్నికలు

- పుర పోరులో పుంజుకున్న కారు
- 14 వార్డులను కైవసం చేసుకున్న బీఆర్ ఎస్
- హస్తానికి ఎదురు గాలి
- 34 లో 14 వార్డులు కాంగ్రెస్ వశం
- 5 వార్డుల్లో సత్తా చాటిన స్వతంత్రులు
- ఒక వార్డుతో సరిపెట్టుకున్న బీజేపీ

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 13:**

బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం మున్సిపల్ ఓట్ల లెక్కింపు రసవత్తరంగా మారింది. ప్రధాన కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అభ్యర్థులు పోటా పోటీగా విజయం సాధించారు. 5 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు, ఒక వార్డులో బిజెపి అభ్యర్థి విజయం సాధించి ప్రధాన పార్టీలకు దీటైన పోటీనిచ్చారు. 1 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కొయ్యడ ప్రసన్న 495 ఓట్లు సాధించి 424 ఓట్లు సాధించిన స్వతంత్ర అభ్యర్థి పొట్ల లలితపై విజయం సాధించారు. 2 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి నిచ్చకోల వంశీకృష్ణ బిఆర్ఎస్ అభ్యర్థి సబ్బని అరుణ్ (330) పై విజయం పొందారు. 3వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి లక్కాకుల సౌజన్య 578 ఓట్లు సాధించి స్వతంత్ర అభ్యర్థి పత్తిపాక రేణుక (236) పై గెలుపొందారు. 4 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఈట కమల కాంగ్రెస్ అభ్యర్థి పంగ శాంత (323)పై గెలుపొందారు. 5వ వార్డులో బీ ఆర్ ఎస్ అభ్యర్థి గోగర్ల స్వప్న 488 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి దుబాసి వరలక్ష్మి (322) పై గెలుపొందారు. 6 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సల్ల కృష్ణవేణి 335 ఓట్ల తో విజయం పొందారు. 7 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి దావస్వాతి 620 ఓట్లు సాధించి స్వతంత్ర అభ్యర్థి ముక్తమల కావ్య జ్యోతి(269)పై గెలుపొందారు. 8 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ నిజాముద్దీన్ 400 ఓట్లు సాధించి స్వతంత్ర అభ్యర్థి జీలకర వాసు(339) పై విజయం సాధించారు. 9 వ వార్డు లో బి ఆర్ ఎస్ అభ్యర్థి కాంపల్లి రాజం 371 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి రొడ్డ శారద (315) పై గెలుపొందారు. 10 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి డీకొండ పద్మ 273 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి చుక్క సరిత (229) పై గెలుపొందారు. 11 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి గాలి సుమలత 364 ఓట్లు సాధించి బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల అనసూయ (223) పై గెలుపొందారు. 12 వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి ధరావత్ తిరుమల వాసు 516 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి జర్పుల లక్ష్మి(510) పై గెలుపొందారు. 13 వ వార్డు లో బి ఆర్ ఎస్ అభ్యర్థి దొంగల రాజ్ కుమార్ 618 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి బండి ఉమ (520) పై గెలుపొందారు. 14 వ వార్డు లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి ఆసాధి మధుకర్ 303 ఓట్లు సాధించి స్వతంత్ర అభ్యర్థి బడే జ్యోతి (246) పై గెలుపొందారు. 15 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి చింతల వసంత 435 ఓట్లు సాధించి స్వతంత్ర అభ్యర్థి ఆరేపల్లి లావణ్య పై గెలుపొందారు. 16 వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి మత్తమారి రాయమల్లు 339 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి రేగుంట రమాదేవి (200) పై గెలుపొందారు. 17 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి రాగం శెట్టి సత్యనారాయణ 524 ఓట్లు సాధించి బీ ఆర్ ఎస్ అభ్యర్థి రాపల్లి విజయ్ కుమార్ (276) పై విజయం సాధించారు. 18 వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి బత్తుల అనిత 481 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి రచ్చ స్వప్న (351) పై గెలుపొందారు. 19 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి షేక్ సిమ్రాన్ 280 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి కాంపల్లి దయామని (236) పై విజయం సాధించారు. 20 వ వార్డు లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి తాండ్ర స్రవంతి 426 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి మత్తమారి సరస్వతి (200) పై గెలుపొందారు. 21 వ వార్డు లో టీఆర్ఎస్ అభ్యర్థి రాజనాల రమేష్ 388 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి ఎలుక ఆకాష్ (336) పై గెలుపొందారు. 22 వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి పీక ఎల్లబాయి 494 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల లలిత (318) పై గెలుపొందారు. 23 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి జంగం కల్పన 427 ఓట్లు సాధించి బిఆర్ ఎస్ అభ్యర్థి



మాడుగుల శృతి (356) పై గెలుపొందారు. 24 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి దామెర విజయలత 401 ఓట్లతో బీ ఆర్ ఎస్ అభ్యర్థి కొత్తూరు వరలక్ష్మి (399) పై రెండు ఓట్ల తేడాతో గెలుపొందారు. 25 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కంకటి ప్రణీత 394 ఓట్లు సాధించి బీఎస్పీ అభ్యర్థి వల్లాల పద్మలత (189) పై గెలుపొందారు. 26 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఇప్ప కుమారస్వామి 366 ఓట్లు సాధించి బి ఆర్ ఎస్ అభ్యర్థి రేణుకుంట్ల సరిత (241) విజయం సాధించారు. 27 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి భేతి శ్రావణ్ కుమార్ 442 ఓట్లు సాధించి ఇండిపెండెంట్ అభ్యర్థి దుగుట రవి (250) పై గెలుపొందారు. 28 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి చిప్ప అర్చన 370 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి గాండ్ల మహేష్ (188) పై గెలుపొందారు. 29 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి మేడి పున్నం చంద్రు 326 ఓట్లు సాధించి బి ఆర్ ఎస్ అభ్యర్థి రాజు లాల్ యాదవ్ (319)పై ఏడు ఓట్ల తేడాతో విజయం సాధించారు. 30 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి సుకేసిని భరద్వాజ్ 376 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి గెల్లి విజయలక్ష్మి (224) పై గెలుపొందారు. 31 వ వార్డు లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి బండారి స్రవంతి 803 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి గెల్లి సంధ్య (258) పై 545 ఓట్ల భారీ మెజార్టీ గెలుపు పొందారు. 34 వ వార్డులో బిజెపి అభ్యర్థి కొక్కుల రామ్మూర్తి 269 ఓట్లను సాధించి బిఆర్ఎస్ అభ్యర్థి గోలి సదానందం (253) పై విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ అభ్యర్థులు రసవత్తరంగా పోటీ పడ్డారు. కాంగ్రెస్ లో టికెట్లు దక్కని అభ్యర్థులు రెబల్ (స్వతంత్ర) అభ్యర్థులుగా పోటీకి దిగి విజయ బావుటాను ఎగురవేశారు. దీంతో కాంగ్రెస్ నుండి 14 మంది, బి ఆర్ ఎస్ నుండి 14 మంది విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థులు 5 గురు, ఒకరు బిజెపి నుండి విజయం సాధించారు. మొత్తం మీద ఈ ఎన్నికలు కాంగ్రెస్ కు దీటైన ఫలితాలను ఇవ్వడం తో బీ ఆర్ ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం మొదలైంది.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# కారు స్పీడ్ తక్కువే..




**కార్పొరేషన్లలో జీరో**
**116 మునిసిపాలిటీల్లో 17 మాత్రమే**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:**

మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా 116 మునిసి పాలిటీల్లో ఎన్నికలు జరగ్గా కారు పార్టీ 17 మునిసిపాలిటీలనే కైవసం చేసుకోగలిగింది. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్1527 వార్డులను గెలుచుకుంటే బీఆర్ఎస్ 774 వార్డుల్లో విజయం సాధించింది. చాలా చోట్ల రెండో స్థానానికి, కొన్నిచోట్ల మూడో స్థానానికే పరిమితమైంది. కార్పొరేషన్లలో ఒక్కటీ దక్కలేదు. నిజామాబాద్ కా ర్పొరేషన్‌లోని 60 వార్డుల్లో బీఆర్ఎస్ కేవలం ఒక స్థానానికే పరిమితమైంది. నల్లగొండ, మహబూబ్‌నగర్, రామగుం డం, కరీంనగర్ కార్పొరేషన్లలో ప్రభావం చూపలేకపోయింది. మక్తల్, కోసిగి, ధర్మపురి, భైంసా మునిసిపా లిటీల్లోనైతే ఖాతా తెరవలేకపో యింది. ఆత్మకూరు, పెద్దపల్లి, నందికొండ, కొడంగల్, మంథని, మదిర, వడ్డేపల్లి, సుల్తానాబాద్, యాదగిరిగుట్ట, ఎల్లారెడ్డి మునిసిపాలిటీల్లో ఒక్కో వార్డునే గెలుచుకుంది. అయితే ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, తూప్రాన్, గడ్డపో తారం, గుమ్మడిదల వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ తన రాజకీయ ఆధిపత్యాన్ని చాటుకుంది. దుబ్బా కలోని 20 వార్డులలో 11 స్థానాల్లో చేర్యాలముని సిపాలిటీలో 12 వార్డులకు గాను 7 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది గడ్డిపోతారం మునిసిపాలి టీలో 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 14 స్థానాలు దక్కించుకొంది. గుమ్మడిదలలో 22 వార్డుల్లో 15 స్థానాలు, ఇస్నా పూర్ లో 26 వార్డు లకుగాను 12, జిన్నారంలో 20 వార్డులకు గాను 8 వార్డుల్లో గెలిచి గులాబీ పార్టీ తన బలాన్ని చాటుకుంది.

**గజ్వేల్, సిరిసిల్లలో గెలుపు ..**

మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నగజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని గజ్వేల్ మునిసిపాలిటీలో 20 వార్డులకుగాను 11 స్థానాలను బీఆర్ఎస్ కైవ సం చేసుకుంది మెదక్ మునిసిపాలిటీ 32 వార్డుల్లో బీఆర్ఎస్ 15 స్థానాలను, తూప్రాన్‌లో 16 స్థానా ల్లో 9 స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుంది. కేటీ ఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజక వర్గంలోని సిరిసిల్ల మునిసిపాలిటీలో 39 వార్డుల కుగాను 27 వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.

### 90 శాతం గెలవకుంటే..

# అదో గెలుపా?

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 :** అధికారంలో ఉన్న పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం 80–90 శాతం స్థానాలు గెలవకపోతే అది గెలుపు ఎలా అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గతంలో మునిసిపల్ ఎన్నికలు జరిగితే మొత్తం 130 మేయర్లు, చైర్ పర్సన్లకు బీఆర్ఎస్ పార్టీ 122 స్థానాలు గెలిచిందని గుర్తు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సఫలమైందని తెలిపారు. శుక్రవారం మునిసిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఇంకా రెండుమూడేళ్లు కొనసాగే అవకాశం ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు అధికార పార్టీకే అనుకూలంగా వస్తాయని అన్నారు. అలాంటి స్థానిక ఎన్నికల్లో గెలిచి తమకు తిరుగులేదన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 'నిజంగా నీ ప్రభుత్వంపైనీకు అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి.. ఆ 10 చోట్ల మీరు గెలిస్తే నిజంగానే దానిని ఒక ఇండికేటర్‌గా పరిగణిద్దాం' అని సీఎంకు సవాల్ విసిరారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్, కేసీఆర్ లాంటి నేతలే ఎన్నికల్లో ఓడిపోయారని, మునిసిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థులు అధైర్యపడవద్దని సూచించారు. నేనే రాజు, నేనే మంత్రి అని విర్రవీగుతున్న సీఎం రేవంత్‌రెడ్డి లాంటి వాళ్లు కూడా ఎందరో వచ్చారు, పోయారని.. ఎవరూ శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. ప్రజా చైతన్యాన్ని తక్కువ అంచనా వేసిన నేతలెవరైనా గాలికి పోతారని అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో సీపీఐకి బీఆర్ఎస్ మద్దతిస్తుందని ప్రకటించారు.



**మునిసిపల్ తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: హరీశ్**

మునిసిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోవాలని చూశారని ఆరోపించారు. డబ్బు రాజకీయాలు, బెదిరింపులు, ప్రభుత్వ యంత్రాంగం అండతో కాంగ్రెస్ సాగించిన అక్రమాలను ఎదిరించి బీఆర్ఎస్ శ్రేణులు సత్తా చాటాయని శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశంసించారు. దాదాపు 700లకు పైగా వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడం మామూలు విషయం కాదని, రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ఇది నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలు..

# సత్తా చాటిన హస్తం పార్టీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డులకు గాను 2,581 వార్డుల ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,349 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 74 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 718 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 17 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. ఇక 25 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. బీజేపీ అభ్యర్థులు 260 వార్డుల్లో గెలుపొందారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 254 వార్డుల్లో విజయం సాధించారు. అయితే నారాయణ్‌పేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మరణించారు. దీంతో ఆ వార్డు ఎన్నిక జరగలేదు. అందువల్ల 2581 వార్డుల ఫలితాలను ప్రకటించారు. 38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్ నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం.

**కార్పొరేషన్లలో సైతం హస్తం హవా..**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో రామగుండం, మంచిర్యాల, నల్గొండ, కొత్తగూడెం కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇక కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ తన సత్తా



చాటింది. మహబూబ్‌నగర్ స్థానం సైతం కాంగ్రెస్ పార్టీ దక్కించుకునే అవ కాశాలు అధికంగా ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. మరో వైపు ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వకపోవ డంతో.. నిజామాబాద్ కార్పొరేషన్‌లో హంగ్ ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. కార్పొరేషన్లలో కాంగ్రెస్ 4, బీజేపీ 1, రెండింటిలో హంగ్ ఏర్పడనుంది.

# కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 13:**

బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కౌంటింగ్ పూర్తవుతున్న సమయంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చి ఫలితాల తీరును విశ్లేషించారు. అనుమతి లేకుండా వచ్చిన మాజీ ఎమ్మెల్యే చిన్నయ్యను పోలీసులు బయటకు వెళ్లాలని సూచించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య పోలీసులతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. అంతలోనే ఏసిపి రవికుమార్ చిన్నయ్యను కౌంటింగ్ కేంద్రం బయటకి పంపారు.



అదే సమయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించేందుకు వచ్చారు. తమకు అనుమతించని పోలీసులు ఎమ్మెల్యే వినోద్ ను లోపలికి ఇలా అనుమతిస్తారని మాజీ ఎమ్మెల్యే చిన్నాయన తోపాటు బి ఆర్ ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బి ఆర్ ఎస్ నాయకులను దూరంగ చెదరగొట్టారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను ఎన్నికల కౌంటింగ్ కేంద్రం నుండి బయటికి పంపాలని బీఆర్ఎస్ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వచ్చి కారెక్కి వెళ్లిపోయారు.

# ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి

**డి హీరేహాళ్ ఫిబ్రవరి 13**

మండలంలోని హిర్దేహల్ గ్రామ సమీపంలో ప్రమాద వశాత్తు ట్రాక్టర్ కిందపడి లక్ష్మణ్28 అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు స్థానికులు తెలిపినందుకు హిర్దేహల్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడని ఈ తరుణంలోని శుక్రవారం సాయంకాలం గ్రామానికి చెందిన ట్రాక్టర్‌లో గ్రామ సమీపంలోనూ తోటలో పనులు ముగించుకొని తిరిగి ఇంటికి బయలుదేరుతున్న సమయంలో తానే సొంతంగా డ్రైవింగ్ చేస్తూ శుక్రవారం సాయంకాలం 7 గంటల సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడిపోవడం జరిగినది ఈ ప్రమాదంలో లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగింది.తల్లి వనజాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

### నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం

# కార్పొరేషన్లలో హంగ్

**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లు, 24 మున్సిపాలిటీల్లో హంగ్ ఫలితాలు వచ్చా యి. ఏపార్టీకి కూడా స్పష్టమైన ఆధిక్యత లభించకపోవడంతో ఇతర పార్టీలతో పొత్తులు, స్వతంత్రుల మద్దతు కీలకంగా మారాయి. ఈ క్రమంలో హంగ్ స్థానాల్లో మేయర్, చైర్‌పర్సన్ పదవులను దక్కించుకునే కింగ్ ఎవరు? వారికి తోడుగా నిలిచే కింగ్ మేకర్ ఎవరన్న దానిపై ఆసక్తి నెలకొంది.నిజామాబాద్, కరీం నగర్, కొత్తగూడెం కార్పొరేషన్లలో ఎవరికీ పూర్తి మెజారిటీ రాలేదు. నిజామాబాద్‌లో కాంగ్రెస్, ఎంఐఎం, కో–ఆప్షన్ సభ్యులు కలిస్తే.. వారికే పీఠం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీనిపై ఆ పార్టీల మధ్య ఇప్పటికే చర్చలు ప్రారంభమయ్యాయి. ఇక కొత్తగూడెంలోనూ కాంగ్రెస్, సీపీఐ కలిసి అధికారం చేజిక్కిం చుకునే దిశగానే అడుగులు పడుతున్నాయి. 66 సీట్లున్న కరీంనగర్‌లో బీజేపీ అత్యధికంగా 30 సీట్లు సాధించినా పీఠం దక్కే అంశంలో స్పష్టత రావాల్సి ఉంది. ఇద్దరు స్వతంత్రులు ఇప్పటికే బీజేపీకి మద్దతి చ్చారు. బీజేపీకి ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీల కో–ఆప్షన్ ఓట్లు ఉన్నాయి. అయితే, బీజేపీయేతర పార్టీలన్నీ ఏకమైతే పరిస్థితిలో మార్పు ఉండవచ్చనే చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో మొత్తం 24 మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. అందులో చాలా చోట్ల స్వతంత్రులు, ఎంఐఎం, కో–ఆప్షన్ ఓట్లతో కాంగ్రెస్ పార్టీనే చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకునే అవకాశాలున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మొత్తం 30 వార్డులుండగా.. కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 4, ఫార్వర్డ్ బ్లాక్ 1, స్వతంత్రులు 3 గెలుచుకున్నారు. ఇక్కడ మ్యాజిక్ ఫిగర్ 16 కాగా.. ముగ్గురు స్వతంత్రులు, ఒక ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. దానికితోడు ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్సీకి ఒక కో– ఆప్షన్ ఓటు ఉంది. ఇంకొకరి మద్దతు ఉంటే కాంగ్రెస్ గెలుపు సాధ్యమవుతుంది. జగిత్యాలలో చైర్‌పర్సన్ పీఠం దక్కాలంటే 26 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం. ఎంఐఎం, స్వతంత్రుల మద్దతుతో పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పావు లు కదుపుతోంది. మెట్‌పల్లి మున్సిపాలిటీలో పోటాపోటీగా ఉంది. రాయికల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్, స్వతంత్రుల మద్దతుతో బీజేపీ చైర్‌పర్సన్ సీటును దక్కించుకునే అవకాశాలున్నాయి. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో బీఆర్ఎస్, సీపీఐ కలిసేందుకు చర్చలు పూర్తయినట్టు తెలిసింది. కుమ్రంభీం జిల్లాలో ఆసిఫా బాద్‌లో 20 స్థానాలకుగాను కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, ఇండిపెండెంట్లు 4 స్థానాల్లో గెలుపొందారు. స్వతంత్రుల మద్దతు కీలకంగా మారింది. కాగజ్‌నగర్‌లో 30 వార్డులకుగాను కాంగ్రెస్‌కు 9, బీఆర్ఎస్‌కు 11, బీజేపీకి 5, స్వతంత్రులకు 4, మజ్లిస్‌కు ఒక సీటు దక్కాయి. ఇక్కడ స్వతంత్రులు, ఎంఐఎం కీలకం కానున్నాయి. వేములవాడలో 28 వార్డులుండగా ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాలేదు. బీఆర్ఎస్ నుంచి గెలి చిన నరాల శేఖర్, కుమ్మరి శిరీష, ఐల శ్రీనివాస్ కాంగ్రెస్ క్యాంపులోకి వెళ్లారు. దీంతో కాంగ్రెస్ బలం 16కు చేరింది. మహబూబాబాద్‌లో సీపీఎం, స్వతంత్రులు, ఎక్స్ అఫీషియో ఓట్లతో పీఠం చేజిక్కించు కునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. వర్ధన్నపేటలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ ఐదు, బీఆర్ఎస్ ఆరు, ఒక ఇండిపెండెంట్ గెలిచారు. స్వతంత్ర అభ్యర్థి కాంగట?ప్రకు మద్దతు ఇవ్వటంతో బలం సమానమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఓటు వేసి, పీఠాన్ని దక్కించుకునే అవకాశం ఉంది. వరంగల్ ఎంపీ కడియం కావ్య కూడా ఇక్కడ ఎక్స్‌అఫీషియోగా ఓటేసే అవకాశం ఉంది. జనగామ మున్సిపాలిటీలో 30వార్డులకు గాను కాంగ్రెస్ 12, సీపీఎం 1, ఇద్దరు స్వతంత్రులు కలిసి కాంగ్రెస్ క్యాంపు బలం 15కు చేరింది. బీఆర్ఎస్ 13, ఇద్దరు స్వతంత్రులు కలిపి ఆ క్యాంపు బలం కూడా 15కు చేరింది. దీనితో ఇరు పార్టీల నుంచి ఎక్స్ అఫీషియో సభ్యులే కీలకం కానున్నారు. కేసముద్రంలోని 16వార్డుల కుగాను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చెరో 8 వచ్చాయి. దీనితో ఎక్స్‌అఫీషియో సభ్యులే కీలకంగా మారారు.